


వనం నాగయ్య,
(కెరటం న్యూస్ ప్రతినిధి):


**నమస్తే నేను మీ తాంద్ర వినోద్‌రావు**

బీజేపీ ఖమ్మం. ఫిబ్రవరి 27న జరిగే వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ బలపరిచిన టీపీయూఎస్ (తపస్) అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయ మిత్రులను వేడుకుంటున్నాను. మిత్రులారా గతంలో వివిధ పార్టీల నుండి ఎందరో అభ్యర్థులు మీ సమస్యలు తీరుస్తామని బూటకపు హామీలిచ్చి ఎమ్మెల్సీ గా గెలిచి ఉపాధ్యాయులను మోసం చేశారు. అది మీ అందరికీ తెలిసిన విషయమే. జీవో నంబర్ 317 వల్ల చెల్లాచెదురైన స్థానిక ఉద్యోగులను తిరిగి తమ సొంత జిల్లాలకు పంపిస్తామని సబ్ కమిటీ వేసిన ప్రభుత్వం ఏమి చేసింది గాడిద గుడ్డు చేసిందనీ మీరందరు ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి.

**స్థానికత ఆధారంగా జీవో నంబర్ 317** వల్ల నష్టపోయిన ప్రతి అభ్యర్థిని తమ సొంత జిల్లాలకు తీసుకొస్తామని బాధితులకు బరాబర్ మేము మాట ఇస్తున్నాం.. అలా దమ్మున్నది కూడా మన తపస్ కే, మన బిజెపి కె నని నేను ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను.

- బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు
- ఖమ్మం, నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థికి మద్దతు ఇవ్వండి..
- 'తపస్' అభ్యర్థి గెలుపు ఉపాధ్యాయుల అభివృద్ధికి మలుపు

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీకి సరైనోడు

# సరోత్తంరెడ్డి

## బిజేపీ రాష్ట్ర నేత వినోద్‌రావు

### ఉపాధ్యాయ మిత్రులారా..

ప్రభావం చూపులేని వ్యక్తులను మండలికి పంపడం వలన వారు ఉపాధ్యాయుల ప్రయోజనాలను ప్రభుత్వానికి తాకట్టు పెట్టి అడుగులకు మడుగులు వత్తుత్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో నంబర్ 1,2 లను మేమే తెచ్చినం అని చెప్పుకొనే వ్యక్తులను నమ్మి ఓటు వేస్తే వారు చివరికి మీ సమస్యలు పరిష్కరించక పోగా.. వారి సమస్యలను మాత్రమే పరిష్కరించుకుంటున్నారు.

జీవో నంబర్ 317 వచ్చినప్పుడు నిత్యం అగ్రరాజ్యంలో ఉంటూ కాలం గడిపిన వాళ్లకు చెక్ పెట్టండి. పెట్టుబడిదారి విధానం అని విమర్శించే ప్రస్తుత ఎమ్మెల్సీ అదే అమెరికాలో సేద తీరుతూ అది ప్రభుత్వ నిర్ణయం మనమేమి చేయగలమని పనికి మాలిన మాటలు మాట్లాడుతున్నారు. కాబట్టి ఉపాధ్యాయ మిత్రులారా ఒకసారి ఆలోచించండి. దేశం అభివృద్ధి చెందాలంటే అది మీ చేతుల్లోనే ఉంది. ఎందుకంటే ఎంతో మంది యువతీ, యువకులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది మీరే కాబట్టి, మరి అలాంటి మీరు మీ సమస్యల పరిష్కారం కోసం మీ తరఫున పోరాడే వ్యక్తి ఎలా ఉండాలో ఎంచుకోవాల్సిన భాధ్యత కూడా మీదే కదా. సమర్థులు కాని వారు మీ తరఫున ఎమ్మెల్సీ అయితే సమస్యలు అలాగే ఉంటాయి, మనం




గతం నుండి అనేక మందిని చూస్తూనే ఉన్నాం. మిత్రులారా మీ అందరికీ సుపరిచితుడు సమస్యల మీద పోరాడే వ్యక్తి, సమస్యలు పరిష్కరించే సత్తా ఉన్న వ్యక్తి వరంగల్ జిల్లాకు చెందిన సరోత్తమ్ రెడ్డి గారు మీ అందరికీ తెలుసు వారికి ఉపాధ్యాయ వృత్తిలో 36 సంవత్సరాలు అనుభవం ఉందనీ. అలాగే వారు ఎస్ జీ టీ, ఎస్ ఎస్ ఏ, పీజీ హెచ్ ఎం గా పనిచేసి అందరి ఆదరాభిమానాలు సొంతం చేసుకున్నారు. 20 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ సంఘాల్లో జిల్లా, మరియు రాష్ట్ర స్థాయిలో సేవలందించారు. తెలంగాణ ఉద్యమంలో టీటీజేఏసీ బాధ్యతలు చేపట్టి సకల జనుల సమ్మెలో 32 రోజుల పాటు వేలాది మంది ఉపాధ్యాయులతో ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో అనేక కోర్టు కేసులను ఎదుర్కొన్నారు. సీఒఈఎస్ రద్దు, జీవో నెంబర్ 317, పీఆర్సీ సహా ప్రభుత్వ ఉపాధ్యాయుల అనేక సమస్యల పరిష్కారం కోసం ముందుండి పోరాడారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ పై న్యాయ పోరాటం చేస్తున్నారు. 2008కి ముందు నియామకమైన బీ ఈడీ అర్హత గల ఉపాధ్యాయులకు పీఎస్ హెచ్‌ఎం పదోన్నతి అవకాశం కల్పించేందుకు పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందిని క్రమబద్ధీకరించేందుకు వారికి కనీస వేతనం అమలు చేసేందుకు విశేష కృషి చేస్తున్నారు.

3డీఏలు పెండింగ్‌లో ఉంచిన గత ప్రభుత్వాన్ని ఇంటికి పంపితే, మరి 5 డీఏలను పెండింగ్ లో ఉంచిన వీరినీ ఎక్కడికి పంపించాలో మీరే నిర్ణయించుకోండి. సిపిఎస్ ఉద్యోగుల వద్ద కట్ చేసిన 10 శాతం డబ్బులతో పాటు మ్యాచింగ్ గ్రాంట్ 10 శాతం నీ ఈ ప్రభుత్వం ఇంతవరకు మీ పీఅర్ఏఎన్ అకౌంట్ లో వేసిందా.. ఆలోచించుకోండి. మీకు ఎవరికైనా పీఆర్ఏఎన్ అకౌంట్లో జమ అయినట్లు మెసేజ్ వచ్చిందా? ఈ డబ్బులను ప్రక్కదారి పట్టిస్తే మాట్లాడని ప్రస్తుత ఎమ్మెల్సీ, మరియు ప్రధాన సంఘాలు అని చెప్పుకుంటూ నిత్యం జనరల్ ఫండ్ రాయించుకుని తమ పబ్బం గడుపుకునే సంఘాల నాయకులు ఏమి చేస్తున్నారో కూడా మనం ఆలోచించుకోవాలి.

### 'పులి' గెలుపు అందరి గెలుపు కావాలి

పులి సరోత్తం రెడ్డి గారిని గెలిపిస్తే కేజీబీవీ ఉద్యోగుల శ్రమ దోపిడీనీ తొలగిస్తాం, అలాగే వారికి గౌరవంతో కూడిన ఒత్తిడి లేకుండా ఉద్యోగం చేసుకునేలా కూడా చేస్తాం, అలాగే ఉపాధ్యాయ ఎన్నికలలో ఒక్క హైస్కూల్ ఉపాధ్యాయులకు మాత్రమే ఓటు ఉంది కాబట్టి మండలిలో మన కోసం పోరాడే వ్యక్తి ఉంటే ఎస్ జీటీ లకు కూడా ఓటు హక్కు ఇప్పిస్తాం... అది మాతోనే సాధ్యం. మిత్రులారా, ఉపాధ్యాయ మేధావులారా విజ్ఞానంతో ఆలోచించండి. మీ తరఫున మండలిలో ఒక గొంతుక వుండాలి అంటే అది ఒక్క బీజేపీతోనే సాధ్యం అని ఓటు వేసేటప్పుడు గుర్తుంచుకోండి. అందరూ కూడా పులి సరోత్తం రెడ్డి గారికి మీ మొదటి ప్రాధాన్యత మరియు రెండవ ప్రాధాన్యత ఓటు కూడా వేసి గెలిపిస్తారని ఆశీస్తూ భారత్ మాతాకి జై, జై హింద్.